క్లుప్తంగా

ముమ్మాటికీ విద్రోహ దినమే



సిరికొండ: తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాంకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటంలో వేలమంది ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారన్నారు. పార్టీ నాయకులు బాలయ్య, కారల్ మార్క్స్, భూమేష్, సంజీవ్, గంగారెడ్డి, ఊశన్న, గంగారం, కృష్ణ, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని జంగిలోడితండాలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఎంపీపీ సంగీతరాజేందర్ ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే బోరు మోటారు కోసం నిధుల ప్రొసీడింగ్‌ను అందజేశారు. తూంపల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘంకు ఐదు లక్షల నిధులను ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేశారు. నిధుల మంజూరు పత్రాన్ని సంఘం సభ్యులకు ఎంపీపీ అందజేశారు. వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచ్‌లు లత, భూదేవ్వ, బాలమణి, గంగాధర్, రఘువాస్, రమేష్‌గౌడ్, నర్సారెడ్డి, శివాజీ, విఠల్, రవి తదితరులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే నెరవేర్చాలి



జక్రాన్‌పల్లి: సమ్మె కాలంలో కారోబార్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మండల జీపీ కారోబార్లు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అజ్మత్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రదీప్‌రెడ్డి, నవీన్‌కుమార్, సాయిలు, మురళి పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



ఇందల్వాయి: ప్రజలు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా ఉండాలని సొసైటీ ప్రతినిధి మమత అన్నారు. మండలంలోని వెంగల్‌పాడ్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ గ్రామ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాస్థాయి శిక్షకులు గోదావరి, సుకన్య, హెచ్‌ఈవో శంకర్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

జడ్జికి మట్టి గణపతి అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టు సముదాయంలోని జిల్లా జడ్జి సునీత కుంచాలకు మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేశ్వర్ గుప్తా శుక్రవారం మట్టి గణపతులను అందజేశారు. అలాగే కోర్టు సిబ్బందికి సైతం గణపతులు అందజేశారు. ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కనకదుర్గ, డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ పురుషోత్తం తదితరులు ఉన్నారు.

హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్: ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నగర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం నగరంలో ఎస్సీ సంక్షేమశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్, సందీప్, సంతోష్, అసిఫ్, రాజు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కోటగల్లీలో భక్తమార్కండేయ ఆలయ పనులను పరిశీలిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే



నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, నాయకులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో గల్లీగల్లీకి రోడ్లు, గడపగడపకు సంక్షేమం అందిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. నగరంలోని పలు డివిజన్‌లలో శుక్రవారం ఆయన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో నిరంతరం అభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. 15వ డివిజన్, 20వ డివిజన్, 21వ డివిజన్‌లో రూ.1కోటి నిధుల చొప్పున అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మేయర్ నీతూకిరణ్, మాజీ నుడాచైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత, సిర్ప రాజు-యెనుగందుల మురళి, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, కార్పొరేటర్లు లావణ్య, సిరిగాధ ధర్మపురి, పంచారెడ్డి నర్సుబాయి, న్యాలమ్ రాజు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో బీజేపీ కార్పొరేటర్–బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదం..

నగరంలోని 20వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన విషయంలో కార్పొరేటర్ న్యాలం రాజుకు, బీఆర్ఎస్ నాయకులు సృజన్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే గణేష్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్‌ల ఎదుటే ఈ వివాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నాయకుడు సృజన్ పార్టీ కండువా వేసుకొని రావడంతో బీజేపీ కార్పొరేటర్ న్యాలం రాజు వారించారు. పార్టీ కండువా వేసుకొని రావడానికి ఇది పార్టీ కార్యక్రమం కాదని కండువా తీసేయేలన్నారు. అనంతరం వారిని స్థానికులు సముదాయించారు.

మార్కండేయ ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

కోటగల్లీలో పునర్‌నిర్మిస్తున్న భక్త మార్కండేయ ఆలయ పనులను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



సిరికొండలో సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

సిరికొండ: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మెకు సీపీఎం, న్యూడెమోక్రసీ నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. నాయకులు బాలయ్య, దాసు, మార్క్స్, సుమన్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



మోపాల్‌లో రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె శుక్రవారం ఐదోరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా మోపాల్‌లోని ప్రధాన రహదారిపై వారు ధర్నా, రాస్తారోకో చేశారు. అంగన్‌వాడీలు సువర్ణ, రాజ్యలక్ష్మీ, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిరావాలి

జక్రాన్‌పల్లి: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈ నెల 17న నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని పార్టీ యువజన అధ్యక్షుడు వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. సభకు పార్టీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు ముఖ్య అతిథిగా వస్తున్నారన్నారు. నాయకులు అభి, డిష్ రాజు, పడాల నారాయణ, పీర్యా, పోశన్న, అక్బర్, రహమత్‌అలీ, సుధీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి





నూత్‌పల్లిలో కుండిలో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న వైద్యశాఖ సిబ్బంది.. నందిపేటలో

డొంకేశ్వర్(ఆర్మూర్): ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ అధికారులు సూచించారు. మండలంలో శుక్రవారం వారు 'ఫ్రైడే- డ్రైడే' కార్యక్రమాన్ని చేపట్టారు. నూత్‌పల్లి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ దోమల వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల ముందు కుండీల్లో, టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ సుచరిత, హెల్త్ సూపర్‌వైజర్‌లు సురేందర్, ప్రమీల ఉన్నారు.

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఫ్రైడే-డ్రైడే నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ నాయకుడు రవిచందర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సిబ్బందికి రెండు పీఆర్సీలు, 9డీఏ ఏరియాస్, సీసీఎస్ బకాయిలు, ఎస్ఆర్బీఎస్, ఎస్బీటీ బకాయిలు చెల్లించాలన్నారు. అలాగే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన గవర్నర్ తమిళసైకి ధన్యవాదాలు తెలిపారు. కార్మిక నాయకులు గోపి, లక్కోరా, నర్సయ్య, జయకుమార్, అనుమాదాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఎస్ఎల్ లేఆఫ్‌ను ఎత్తివేయాలి

బోధన్: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్(ఎన్డీఎస్ఎల్) లేఆఫ్‌ను వెంటనే ఎత్తివేసి పునరుద్ధరించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. పట్టణంలో ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 42వ రోజు కొనసాగాయి. శిబిరాన్ని పాపయ్య సందర్శించి, మద్దతు తెలిపారు. ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడపాలని పేర్కొన్నారు. నాయకులు వేల్పూర్ భూమయ్య, భూమన్న, ఎల్లయ్య, కార్మిక నాయకులు పాల్గొన్నారు.



సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేపట్టడంతో శనివారం నగరంలోని పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు నగర ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశంలు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

రేపు పాలకంకులు పుస్తక ఆవిష్కరణ సభ

నిజామాబాద్ సిటీ: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం ప్రముఖ యువ కవయిత్రి మాదస్త ప్రణవి రచించిన పాలకంకులు పుస్తకావిష్కరణ సభ నిర్వహించనున్నట్లు హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కాంచనపల్లి, గౌరవ అతిథులుగా జిల్లా యువజన సమన్వయకర్త శైలి బెలాల్, నవ్య భారతి విద్యాసంస్థల అధినేత సంతోష్ కుమార్, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి కుమార్ హాజరు కానున్నారని తెలిపారు. అలాగే ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల పుస్తక పరిచయం నిర్వహించనున్నారని, జిల్లాలోని సాహితీవేత్తలు సాహిత్యాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవేందర్ కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



నిజామాబాద్‌అర్బన్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగభుషణం పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలో శుక్రవారం రెండోరోజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18నుంచి 22వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోయే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు సురేష్, మైలారం బాలు, రాములు, నక్క రాజేందర్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

బోధన్: ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్ర యాదవ్ సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యువత దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఈమేరకు శుక్రవారం పలువురి దరఖాస్తులను ఆయన ఆర్టీవో కార్యాలయంలో అందించారు. నాయకులు బెంజర్ గంగారాం, కౌన్సిలర్ దూప్‌సింగ్, అశ్వక్, నక్క లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయాలి



పెర్కిట్(ఆర్మూర్): ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయాలని ఉన్నతి ప్రోగ్రాం స్టేట్ రిసోర్స్‌పర్సన్ లక్ష్మీనాథం, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నరేష్ అన్నారు. పెర్కిట్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఉన్నతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలు అర్థం చేసుకునే విధంగా బోధన ఉండాలన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించుకుని తరగతులు నిర్వహించాలన్నారు. నాగనాథ్, నరేందర్, రాజశేఖర్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ డే





నగరంలో ఇంజినీర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు.. రోటరీ జేమ్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌అర్బన్/సిరికొండ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం భారతదేశం గర్వించదగ్గ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ మిర్యాల శ్రీమన్నారాయణ, ప్రముఖ ఆర్కిటెక్ట్ ఇంజినీర్ వెంకటేష్‌లను లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే జిల్లా కేంద్రానికి చెందిన అయిదుగురు ఇంజినీర్లను రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మహేష్ బిగాల పాల్గొని, మాట్లాడారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, సహా అధ్యక్షుడు రమణ, వంశీ కుమార్, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిరికొండ మండలంలో..

ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల, నగరంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల సౌకర్యార్థం ఆయా కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు పవన్, నిఖిల్, శివసాయి, రవీందర్, సాయికృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

గూపన్‌పల్లి పార్కు పరిశీలన

నిజామాబాద్ రూరల్: మండలంలోని గూపన్‌పల్లిలోగల పార్కును నుడా చెర్మన్ ఈగ సంజీవరెడ్డి శుక్రవారం సందర్శించారు. ప్రజలు పార్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు నుడా చెర్మన్‌ను సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గూపన్‌పల్లిలో నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అనుమతిలేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోండి



నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో అనుమతి లేకుండా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, ఏఐఎస్‌బీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు నగరంలో అదనపు జిల్లా విద్యాశాఖాధికారి నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు రమావత్ లాల్‌సింగ్, మహేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,800	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,055	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	18	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	25	50	బీట్‌రూట్	35	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	35	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

- స్క్రీన్-1: జవాన్(తెలుగు)- 10.30; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి-1.35,7.25; మార్క్ ఆంటోని(తెలుగు)-4.30; చాంగులే బంగారురాజా (తెలుగు)-10.20
- స్క్రీన్-2: సోదర సోదరీమణులారా-11.00; బిచ్చగాడు-1.20,10.25; జవాన్(తెలుగు)-4.20; మార్క్ ఆంటోని(తెలుగు)- 7.30
- స్క్రీన్-3: మార్క్ ఆంటోని(తెలుగు)-10.30; జవాన్(హిందీ)- 1.25,7.20,10.30; చాంగులే బంగారు రాజా -4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
- స్క్రీన్-2: చాంగులే బంగారురాజా-12.00; బిచ్చగాడు(తెలుగు)-2.50; జవాన్(తెలుగు)- 5.40; జవాన్(హిందీ)-9.15
- స్క్రీన్-3: రామన్న యూత్(తెలుగు)-12.50; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)-3.35,10.10; ఖుషి(తెలుగు)- 6.45
- స్క్రీన్-4: మార్క్ ఆంటోని(తెలుగు)-10.25, 7.00; ది నన్-2(ఇంగ్లీష్)- 1.35; చాంగులే బంగారురాజా-4.10,10.10

- దేవి: మార్క్ ఆంటోని
- నటరాజ్: జవాన్(హిందీ)
- లలితామహల్: మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
- విజయ్: జవాన్(తెలుగు)